# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 192 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 10 మార్చి 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


# నేరాల తీరుకు అనుగుణంగా పనితీరు మార్చుకోవాలి

## నేరాల తీరు మారి.. సైబర్ క్రైమ్ పెరిగింది
## పోలీస్ ఆఫీసర్స్ రీట్రీట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 9 (నమస్తే ఉదయం)**

ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. మనం ఎక్కడున్నామోతెలిసుకోగలిగితే మనం ఎక్కడికి చేరుకోవాలో తెలుస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026 కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ రిట్రీట్ కార్యక్రమం ద్వారా సమస్యలు, పరిష్కారాలపై విశ్లేషించుకున్నట్లు సిఎం తెలిపారు. ఛాలెంజ్ లు రెండు రకాలు.. ఒకటి టెక్నికల్ ఛాలెంజ్, రెండోది అడాప్టివ్ఛాలెంజ్ అన్నారు. రిసోర్సెస్, సమయాన్ని కేటాయిస్తే టెక్నికల్ ఛాలెంజ్ ను అధిగమించవచ్చన్నారు. కానీ అడాప్టివ్ఛాలెంజ్ విషయంలో ఎదురైన సమస్య లోతును అర్థంచేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలన్నారు. రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ ఉండకూడదనే తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకున్నామని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడానికి ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 2100కి.మీ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా పరిగణించుకుంటున్నాం అని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని ..మిగతా 2లో

## పేదవాడి ఇళ్లు కూలగొట్టే ఉద్దేశం
# ప్రభుత్వానికి లేదు: సీఎం






### చెరువుల పునరుద్ధరణ కొనసాగుతుంది.. నిర్వాసితులకు డబుల్ ఇళ్లు ఇస్తాం
### కూకట్‌పల్లి నల్ల చెరువును ప్రారంభం.. చెరువుకు హారతి ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 9 (నమస్తే ఉదయం)**

మూసీ అభివృద్ధిని అడ్డుకోవడమంటే.. తెలంగాణ పురోగతిని అడ్డుకోవడమే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిర్వాసితుల్లో అర్హులైన పేదలు ఉంటే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తాం. పేదవాడి ఇల్లు కూల్చడం ప్రభుత్వ ఉద్దేశం కాదన్నారు. వరదల వల్ల ఇళ్లు మునిగిపోతే కుటుంబం మొత్తం నష్టపోతుంది. వరద ముప్పును తప్పించాలంటే చెరువులను పునరుద్ధరించాలి. మూసీని పునరుద్ధరించకుంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవని అన్నారు.. భాజపా ప్రభుత్వాలు గంగా, సబర్మతి, సరయూ నదుల అభివృద్ధిని చేపట్టలేదా? మూసీ అభివృద్ధిని మాత్రం ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. మూసీ పునరుద్ధరణను వ్యతిరేకించడమంటే రాష్ట్రానికి అన్యాయం చేయడమేనని, దీనివల్ల ఎవరికైనా నష్టం జరిగితే మంచి పరిహారం ఇచ్చి ఆదుకుంటాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. కూకట్‌పల్లి నల్ల చెరువు అభివృద్ధి చూస్తే ఆనందంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైడ్రా ..మిగతా 2లో

### మెగా ఈవెంట్లలో పతకాలు
# సాధించడమే లక్ష్యం

### యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీని సిద్ధం చేయాలని సీఎం ఆదేశం
### ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ఉండాలన్న రేవంత్




**హైదరాబాద్, మార్చి 9 (నమస్తే ఉదయం)**

తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక అడుగులు వేశారు. ఒలింపిక్స్ వంటి మెగా ఈవెంట్లలో రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడమే ధ్యేయంగా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో క్రీడాశాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం భవిష్యత్తు ప్రణాళికలను ఖరారు చేశారు. ప్రధానంగా గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలని సీఎం సూచించారు. అక్కడ ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలతో పాటు యూనివర్సిటీ కాంప్లెక్స్, అత్యాధునిక హాస్టల్ భవనాలు, వివిధ క్రీడల శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీనికి సంబంధించి పలు ఆర్కిటెక్చర్ నమూనాలను పరిశీలించిన ఆయన, భవిష్యత్తులో ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా మౌలిక సదుపాయాలు ఉండాలని స్పష్టం చేశారు. కేవలం గచ్చిబౌలి మాత్రమే కాకుండా, హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం, కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియాలను కూడా ఆధునికీకరించాలని నిర్ణయించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ క్రీడాకారుల ప్రతిభను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది.

# ఇరాన్ సుప్రీంగా మొజ్తబా

### ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా
### దేశవ్యాప్తంగా ప్రజలు సంబరాలు



**లెబనాన్, మార్చి 9 (నమస్తే ఉదయం)**

ఇజ్రాయెల్, అమెరికాతో యుద్ధం భీకరంగా సాగుతున్న వేళ ఇరాన్ తన కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకుంది. అమెరికా హెచ్చరికలను భేఖాతరు చేస్తూ ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నేతగా ప్రకటించింది. మరోవైపు ఇరాన్‌తోపాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై అమెరికా, ఇరాన్ దాడులు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌లోని చమురు నిల్వ కేంద్రాలపై దాడుల కారణంగా వెలువడుతున్న పొగలు పర్యావరణానికి పెను ముప్పు అనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ ఎంపిక కొలిక్కివచ్చింది. ఇరాన్‌లోని 88మంది మతగురువులతో కూడిన 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' కొత్త సుప్రీం లీడర్‌గా ఖమేనీ కుమారుడు మొజ్తబాను ఎన్నుకుంది. ఇస్లామిక్ రిపబ్లిక్‌లో అత్యంత రహస్య వ్యక్తిగా పేరొందిన మొజ్తబా ఖమేనీ, ఇరాన్ యుద్ధ వ్యూహంలో ..మిగతా 2లో

## లిక్కర్ స్కాం కేసులో
# కవితకు మళ్లీ నోటీసులు!
## కవిత సహా 23 మందికి నోటీసులు

**న్యూఢిల్లీ, మార్చి 9 (నమస్తే ఉదయం)**



ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కవిత సహా 23 మంది నిందితులకు ఢిల్లీ హైకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు నిందితులకు ఊరట కలిగిస్తూ ఇటీవల ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా వాదనలు వినిపించారు. ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులో నిందితులుగా ఉన్న ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవితతో పాటు మొత్తం 23 మందిపై సీబీఐ అభియోగాలను డిశ్చార్జ్ చేస్తూ వారికి ఊరట కలిగించడం తెలిసిందే. అయితే ఢిల్లీ లిక్కర్ పాలసీ ..మిగతా 2లో

# మోదీ రాజీపడ్డారు

### మోదీపై మండిపడ్డ రాహుల్
### కుట్ర బయటపడుతుందనే వెనుకడుగు
### దేశ ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది
### సంక్షోభంతో చమురు ధరల పెరిగే అవకాశం
### కేంద్రంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
### పశ్చిమాసియా సంక్షోభంపై చర్చకు డిమాండ్

**న్యూఢిల్లీ, మార్చి 9 (నమస్తే ఉదయం)**

భారత ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ఇష్టపడటం లేదని ఆరోపించారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చ జరిగితే ప్రధాని మోదీ అమెరికా, ఇజ్రాయెల్‌కు ఎలా రాజీ పడ్డారో ..మిగతా 2లో



# వివాదాస్పదంగా ఆత్మకూర్-గద్వాల హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం..

**బీజేపీ,కాంగ్రెస్ పార్టీల మధ్య ముదురుతున్న వివాదం..**

**ఇరిగేషన్ నిధులతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంపై కోర్టును ఆశ్రయించిన నిర్వాసితులు..?**

**ఆర్ అండ్ బీ నిధులతో ప్రభుత్వం ఈ రహదారి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయనుందా? లేక ఇరిగేషన్ నిధులతోనే చేయనుందా?**

గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 9(నమస్తే ఉదయం)



ఆత్మకూర్-గద్వాల మధ్య కృష్ణా నదిపై నిర్మిస్తున్న హై లెవల్ బ్రిడ్జి(వారధి) అంశం ప్రస్తుతం రాజకీయంగా, న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నమయ్యాయి.మక్తల్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ప్రతిష్టాత్మకంగా తీసుకుని,స్థానిక ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ఈ బ్రిడ్జి నిర్మాణం ఆదిలోనే అత్యంత వివాదాస్పదంగా మారింది.బ్రిడ్జి చుట్టూ రాజకీయ న్యాయ పరమైన అంశాలే కీలకంగా మారాయి.ఇరిగేషన్ శాఖ నిధులతో ఈ బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియ టెండర్లు చేపట్టడం వివాదానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. రోడ్లు భవనాల శాఖ,(ఆర్ అండ్ బీ) పరిధిలోకి వచ్చే ఈ పనిని ఇరిగేషన్ నిధులతో ఎలా చేస్తారని,బీజేపీ ఎంపీ డీకే అరుణ,జూరాల ప్రాజెక్టు పరివాహక ప్రాంత నిర్వాసితులు అభ్యంతరం వ్యక్తం చేయడం తీవ్ర అయోమయానికి తావిస్తోంది.జూరాల ప్రాజెక్టు పరివాహక ప్రదేశంలో ప్రాజెక్టు సేఫ్టీ కోసం నిర్మించాల్సిన ఈ బ్రిడ్జి ను ఆత్మకూర్-గద్వాల కనెక్టివిటీ రహదారిగా మార్చడం నిబంధనలకు విరుద్ధంగా ఉందని,పాలమూరు ఎంపీ డీకే అరుణ బహిరంగంగానే అభ్యంతరం వ్యక్తం చేయడమే కాక ,జూరాల ప్రాజెక్టు వద్ద ముంపు నిర్వాసితులతో బహిరంగ చర్చకు రావలసిందిగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కి ఆమె సవాల్ విసిరారు. అదే సందర్భంలో ఆత్మకూర్-గద్వాల రోడ్డు నిర్మాణానికి వ్యతిరేకం కాదని, ఆర్ అండ్ బీ నిధులతో హై లెవల్ బ్రిడ్జి నిర్మించాల్సిందిగా సూచించారు. జూరాల ప్రాజెక్టు సమీపంలో నిర్మించాల్సిన బ్రిడ్జి ను ఆత్మకూర్ కు తరలించడాన్ని సవాల్ చేస్తూ, కొంతమంది నిర్వాసితులు కోర్టు ను కూడా ఆశ్రయించినట్లు తెలిసింది.ఈ నేపథ్యంలో చోటు చేసుకున్న వివాదాలు కాంగ్రెస్, బీజేపీ పరస్పర ఆధిపత్య పోరుకు వేదికైంది. ఆత్మకూర్-గద్వాల రహదారి వంతెననిర్మాణానికి రూ.121.92 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఇరిగేషన్ నిధుల నేపత్యంలో ఈ నిధులను పూర్తిగా ఆర్ అండ్ బీ శాఖకు బదిలీ చేసి,ప్రత్యేక చర్యలు చేపడితే గాని ఈ చిక్కుముడి వీడేటట్లు లేదని స్పష్టమవుతుంది.ఏది ఏమైనా ప్రభుత్వ శాఖల నిధుల కేటాయింపు వల్ల రాజకీయ వివాదాలకు దారితీసింది.ఈ సందర్భంగా ఆత్మకూర్ లో కాంగ్రెస్ పార్టీ బీజేపీ కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది.

# నేరాల తీరుకు అనుగుణంగా పనితీరు మార్చుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**


అన్నారు. దేశంలో ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారింది. ట్రాఫిక్ సమస్యలతో బెంగుళూరు నగరంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముంబై, చెన్నై నగరాలు వరదలతో సతమతమవుతున్నాయి. అలాంటి మెట్రోపాలిటన్ నగరాల నుంచి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు మొట్టమొదట సహాయం కోసం ఎదురు చూసేది పోలీసుల కోసమేనని అన్నారు. ఒకప్పుడు తీవ్రవాదం ఒక సమస్యగా ఉండేది.. ఇందుకోసం ఆక్టోపస్, గ్రేహౌండ్స్ లాంటి వ్యవస్థలు తీసుకొచ్చారు. అవినీతిని నిరోధించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఫిజికల్ క్రైమ్ నిరోధించేందుకు ఇప్పటి వరకు వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాం. కానీ ఇప్పుడు నేర స్వరూపమే మారిపోయింది. సైబర్ క్రైమ్ పెరిగిపోతున్న ఈ రోజుల్లో మన సిస్టం ను అప్ గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యం ఉన్న అధికారులను నియమించుకోవాల్సిన అవసరం ఉంది. ఉన్న సిబ్బంది, అధికారులను అప్ గ్రేడ్ చేసుకోకపోతే నేరాలను నిరోధించలేమని గుర్తు చేశారు.రిట్రీట్ కార్యక్రమం ద్వారా మీ సమస్యలను గుర్తించి విశ్లేషించుకున్నారు. సమస్య ఏమిటో గుర్తిస్తే 50 శాతం సమస్య పరిష్కారం అయినట్లే. సైబర్ క్రైమ్, నార్కోటిక్స్, రిక్రూట్ మెంట్, ఇతర అంశాలకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి మీరు కొన్ని ప్రతిపాదనలు అందించారు. సమస్యల పరిష్కారానికి మీరు అందించిన ప్రతిపాదనలపై విశ్లేషించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తాం.. మీ ప్రతిపాదనలపై కమిటీలో విశ్లేషించి చట్టం రూపంలో మా ముందుకు తీసుకురండి. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకుంటుంది. పోలీస్ శాఖలో సిబ్బంది రేషనలైజేషన్ చేసుకుని జనాభా ప్రాతిపదికన పోలిసింగ్ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలి. పోలీస్ శాఖలో ఉద్యోగులు ఆటో మోడ్ కు వెళితే సమాజానికి అత్యంత ప్రమాదకరం. ఇతర శాఖల్లా పోలీస్ శాఖలో ఆటో మోడ్.. ఆటో ప్రమోషన్ ఉండదు. పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవ్వాల్సిందేనని అన్నారు.అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంది. మీ పనితీరు ఆధారంగానే పోస్టింగులు ఉంటాయి. ప్రతీ ఏటా డిసెంబరులో రిట్రీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. బడ్జెట్ ప్రవేశపెట్టకముందే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటే అవసరమైన నిధులను బడ్జెట్ లో కేటాయించుకోవచ్చుని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమానికి వచ్చిన సిఎంకు పోలీస్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

# పేదవాడి ఇళ్లు కూలగొట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు: సీఎం

**మొదటి పేజీ తరువాయి...**

పునరుద్ధరించిన కూకట్‌పల్లి నల్ల చెరువును ప్రారంభించి ఆయన మాట్లాడారు. సీఎంగా మీ ముందుకు రావడం ఆనందంగా ఉంది. ఆనాడు ఎంపీగా కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఉన్నా నిధులు లేక చేయలేకపోయా. ఇప్పుడు అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తాను. చెరువుల పునరుద్ధరణ వల్ల పేదలకు నష్టం కలిగి ఉండవచ్చు. గతంలో తాను మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న సమయంలో నిధులు లేక ఈ నల్లచెరువును అభివృద్ధి చేయలేక పోయినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు. కూకట్‌పల్లిలో ప్రస్తుతం నల్లచెరువు అభివృద్ధిని చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌ను 100 శాతం అభివృద్ధి చేస్తానన్నారు. కూకట్‌పల్లిలో నల్లచెరువును హైడ్రా పునరుద్ధరించగా,సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నల్లచెరువుకు గంగా హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తామన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత అభివృద్ధి తో పాటు సంక్షేమంపై దృష్టి పెడతామని తెలిపారు. ఏ పేదవాడి ఇళ్లు కూలగొట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. చెరువుల పునరుద్ధరణలో నిర్వాసితులకు న్యాయం చేస్తామని ప్రకటించారు. హైడ్రా తెచ్చినప్పుడు చాలా విమర్శలు వచ్చాయన్నారు. చెరువులు, కాల్వలు ఆక్రమించి ఇళ్లు నిర్మిస్తే అనేక ఇబ్బందులొస్తాయని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించాలంటూ ఈ సందర్భంగా చెరువులు, నాలాల ఆక్రమణదారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. నిర్వాసితులకు ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందన్నారు. అలాగే నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తామని ప్రకటించారు. చెరువులను అభివృద్ధి చేసుకోవాలని ప్రజలకు సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. కొందరికి కష్టం వచ్చినా.. బాధపడినా చెరువులను అభివృద్ధి చేస్తున్నామని కుండబద్దలు కొట్టారు. అభివృద్ధిని అడ్డుకోవద్దని కోరుతున్నానంటూ ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. ఢిల్లీలో కాలుష్యంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. ఢిల్లీ లాంటి పరిస్థితులు మనం తెచ్చుకోకూడదంటూ హైదరాబాద్ నగర ప్రజలకు తెలంగాణ సీఎం హితవు పలికారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకోవాలంటూ నగర ప్రజలకు సీఎం రేవంత్ సూచించారు. హైడ్రా మొదలైనప్పుడు చాలా విమర్శలు, ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. కానీ అవన్నీ తాను మౌనంగా భరించానన్నారు. కానీ ఇప్పుడు ఈ డెవలప్‌మెంట్ చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తుంటే తనను తిట్టిన తిట్లు కూడా ఆశీర్వాదంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఇక్కడ అనధికారికంగా నివాసాలు నిర్మించుకున్న కొందరని ఇబ్బంది పెట్టి ఉంటామని.. వారందరికీ డబుల్ బెడ్ రూంలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. చెరువులు కబ్జాకు గురైతే వరదలు వస్తే ఇంట్లోకి వచ్చి మన వస్తువులు మొత్తం మునిగిపోతాయని వివరించారు. చెరువులను ఆక్రమించిన వాళ్ళు సహకరించాలని కోరుతున్నానని తెలిపారు. ఇలాంటి ప్రదేశాల్లో మహిళలకు స్వయం సహాయక స్టాల్స్ ఏర్పాటు చేయమని చెప్పానని గుర్తు చేశారు. చిన్న పిల్లలకు ఆట స్థలం కోసం కూడా ఈ పార్కులు పనికి వస్తాయన్నారు. ఇక్కడ ఇంతకు ముందు కోరినట్లు షటిల్ కోర్టు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. నాలాలకు రక్షణగా గోడలు కట్టాలన్నారు. ఢిల్లీలో పార్లమెంట్‌కు సెలవులు ప్రకటించే పరిస్థితి పొల్యూషన్ వల్ల వచ్చిందని గుర్తు చేశారు. ముందు చూపు లేక ఢిల్లీకి ఆ పరిస్థితి వచ్చిందన్నారు. బొంబాయిలో వర్షం కురిస్తే ఇంట్లోంచి బయటకి రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కి రావద్దంటే మూసి ప్రక్షాళన చేయాల్సిందేనని కుండబద్దలు కొట్టారు.

మూసి ప్రక్షాళన వద్దంటే అది హైదరాబాద్ ఫ్యూచర్‌ను అడ్డుకున్నట్లేనని పేర్కొన్నారు. నిధులు ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని.. మంచి అధికారులను మీకు ఇచ్చానని తెలిపారు. పని చేయించుకోవడం మీ వంతు అంటూ



చిత్రపటానికి నివాళులు అరిపిస్తున్న స్నేహితులు

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మిత్రుడి చిత్రపటానికి నివాళులు

**కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన స్నేహితులు**

జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 09(నమస్తే ఉదయం):

ఇటీవల జనగామ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దేవరుప్పుల మండలం, పెద్దమడూర్ గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ మరాఠి దినేష్ రోడ్ ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం పెద్దమడూర్ గ్రామంలో నిర్వహించిన దినేష్ పెద్దకర్మ సందర్భంగా వారి స్నేహితులు గునిగంటి నర్సింగ్, నకీర్త శేఖర్, బొడ్డు ప్రవీణ్, బక్క దినేష్,లు కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, వారి కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు..

# లిక్కర్ స్కాం కేసులో కవితకు మళ్లీ నోటీసులు!

**మొదటి పేజీ తరువాయి...**

కేసులో నిందితులకు అనుకూలంగా రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. కేసు విచారణలో భాగంగా నిందితులపై ఉన్న అభియోగాలను మరింత లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని, కింది కోర్టు నిర్ణయంపై స్టే ఇవ్వాలని సీబీఐ కోరింది. దీనిపై స్పందించిన ఢిల్లీ హైకోర్టు, నిందితులు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఇటీవల రౌస్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కాం కేసులో కీలక వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లలోని కొన్ని అంశాలపై స్పష్టత లేదని, సాక్ష్యాధారాల సేకరణలో జాప్యం జరుగుతోందని కోర్టు అభిప్రాయపడింది. కొందరు నిందితులు తమపై ఉన్న కేసులను కొట్టివేయాలని (డిశ్చార్జ్) కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై రౌస్ అవెన్యూ కోర్టు సానుకూలంగా స్పందించింది. కేవలం ఆరోపణలతో కేసు దర్యాప్తు జరిగిందని, తగినన్ని ప్రాథమిక ఆధారాలు లేకుండా నిందితులను ఎక్కువ కాలం జైల్లో ఉంచడం లేదా విచారణను సాగదీయడం సరికాదని కోర్టు పేర్కొంది. ఈ క్రమంలోనే 23 మంది నిందితులపై ఉన్న అభియోగాలను కోర్టు కొట్టివేస్తూ వారి లిక్కర్ పాలసీ కేసు నుంచి విముక్తి కల్పించింది. సీబీఐ ఇప్పుడు ఈ అంశాలన్నింటినీ ఢిల్లీ హైకోర్టులో సవాలు చేస్తోంది. ఆప్ ప్రభుత్వం హయాంలో జరిగిన లిక్కర్ పాలసీ స్కామ్‌లో భారీగా ముడుపులు చేతులు మారాయని, దీని వెనుక ఉన్న 'సౌత్ గ్రూప్', ఇతర రాజకీయ నేతల ప్రమేయాన్ని నిరూపించడానికి మరింత లోతుగా దర్యాప్తు జరగాలని సీబీఐ వాదిస్తోంది. ఈ కేసు తదుపరి విచారణ మార్చి 16కు ఢిల్లీ హైకోర్టు వాయిదా వేసింది.

# మోదీ రాజీపడ్డారు

**మొదటి పేజీ తరువాయి...**

బయటపడుతుందని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితులు దేశ ప్రజలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. అలాగే అక్కడి సంక్షోభం చమురు ధరల పెరుగుదలకు దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. "పశ్చిమాసియా సంక్షోభం భారత ఆర్థిక వ్యవస్థకు పెద్ద నష్టాన్ని కలిగిస్తుంది. స్టాక్ మార్కెట్లలో ఏం జరుగుతుందో మీరు చూశారు. ప్రధాని మోదీ అమెరికా ట్రేడ్ డీల్‌పై సంతకం చేశారు. దీంతో దేశం దెబ్బ తినబోతోంది. అలాగే పశ్చిమాసియా సంక్షోభం గురించి చర్చించడంలో వారికి ఏ సమస్య ఉంది? ఆ తర్వాత మనం ఇతర అంశాలపై చర్చ జరపవచ్చు. పశ్చిమాసియా మన దేశానికి ముఖ్యం కాదా? ఇంధన ధరలు, ఆర్థిక విధ్వంసం మనకు ముఖ్యమైన చర్చనీయాంశాలు కావా? అవే మనకు ప్రజా సమస్యలు" అని రాహుల్ గాంధీ అన్నారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని తాము ముఖ్యమైనదిగా భావిస్తున్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకే ఆ అంశంపై చర్చను కోరుతున్నామని అన్నారు. "కానీ కేంద్ర సర్కార్ పశ్చిమాసియా సంక్షోభం గురించి చర్చ జరిపేందుకు ఇష్టపడడం లేదు. ఎందుకంటే ఆ అంశంపై చర్చ జరిపితే ఇతర విషయాలు బయటకు వస్తాయి. ప్రధాని మోదీ వైఖరి బయటపడుతుంది. మోదీ ఎలా రాజీ పడ్డారు? ఆయనను ఎలా బ్లాక్ మెయిల్ చేస్తున్నారు? వంటి విషయాలు తెలుస్తాయి.

# ఇరాన్ సుప్రీంగా మొజ్తబా

**మొదటి పేజీ తరువాయి...**

ఇప్పుడు కీలక పాత్ర పోషించనున్నారు. శక్తిమంతమైన రివల్యూషనరీ గార్డ్స్ ఆయన ఆదేశాల మేరకు పనిచేస్తాయి. మొజ్తబా ఇప్పటివరకు ఎన్నడూ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఏ ప్రభుత్వ పదవినీ చేపట్టలేదు. ఇరాన్? సుప్రీం లీడర్?గా మొజ్తబా ఖమేనీ ఎన్నిక కావడం పట్ల ఆ దేశ వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. అనేక మంది మద్దతుదారులు వీధుల్లోకి వచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 1969లో మషాద్ నగరంలో జన్మించిన మొజ్తబా, చిన్నతనం నుంచే తన తండ్రి షా పాలనను చూస్తూ పెరిగారు. ఇరాన్-ఇరాక్ యుద్ధంలో రివల్యూషనరీ గార్డ్స్ తరపున పోరాడారు. 1989లో తన తండ్రి అయాతుల్లా ఖమేనీ సుప్రీం లీడర్ అయిన తర్వాత, మొజ్తబా క్రమంగా తన పట్టును పెంచుకున్నారు. 2008 నాటి వికీలీక్స్ పత్రాలు ఆయన్ను తెర వెనుక అసలు అధికారిగా అభివర్ణించాయి. 2005, 2009 ఎన్నికల్లో అహ్మదీ నెజాద్ గెలుపులో మొజ్తబా కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్ నాయకత్వంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఏం జరుగుతుందో చూద్దామని వ్యాఖ్యానించారు. అంతకుముందు ఇరాన్? కొత్త నాయకుడు ఎవరైనా తమ ఆమోదం ఉండాలని, లేకపోతే వారు ఎక్కువ కాలం కొనసాగలేరని ట్రంప్? హెచ్చరించారు. మొజ్తాబా నాయకత్వాన్ని తాను అంగీకరించబోనని ఇప్పటికే ట్రంప్ స్పష్టం చేశారు. అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వీడియో సందేశం ద్వారా ఇరాన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇరాన్‌ను నిరంకుశత్వ పాలన నుంచి విముక్తి చేయడమే తమ లక్ష్యమన్న ఆయన, ఇరాన్ ప్రజలు తిరగబడితే ఇరు దేశాలు మళ్లీ మంచి మిత్రులుగా మారే రోజు ఎంతో దూరంలో లేదని పిలుపునిచ్చారు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా ఎన్నికైన అయతొల్లా మొజ్తాబా ఖమేనికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అభినందనలు తెలిపారు. ఇరాన్‌కు మద్దతుగా ఉంటామని పుతిన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం పుతిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎన్నికైన మొజ్తాబాకు శుభాకాంక్షలు. ఈ క్లిష్ట సమయంలో ఇరాన్‌కు రష్యా అండగా నిలబడుతుంది.

# కొత్తకోట మున్సిపల్ పాలక మండలిని సన్మానించిన సగర యువజన సంఘం





కొత్తకోట మార్చి 9( నమస్తే ఉదయం )

కొత్త కోట సాగర యువజన సంఘ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ పోతులపల్లి అరుణ శ్రీనివాస్ సాగర్, వైస్ చైర్ పర్సన్ పాపయ్య గారి పల్లవి కృష్ణ రెడ్డి , పాలక మండలి సభ్యులు బోయేజ్, అయ్యన్న, రవీందర్ రెడ్డి, అబ్దుల్ నబీ, జి మురళి, తిరుపతయ్య, మంజుల రామకృష్ణ, అఖిల సుభాష్, గాయత్రి సత్యం సాగర్, చంద్రకాంత్, సంజీవులు, సుధ రామ్మోహన్ రెడ్డి, లను సగర ఉప్పర యువజన సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యస్ పి సురేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి పి వినోద్ సాగర్, కోశాధికారి కురుమూర్తి సాగర్ , సంఘం సభ్యులు. ఉమ్మడి జిల్లా మాజీ యువజన సంఘం అధ్యక్షులు నరేంద్ర సాగర్, జిల్లా యువజన సంఘం మాజీ కోశాధికారి చంద్రశేఖర్, సాగర్ టైలర్ శ్రీను, రమేష్ సాగర్, శ్రీరాములు, రాజు, వినోద్ కుమార్, రామాంజనేయులు, కృష్ణ, శ్రీనివాసులు, శ్రీకాంత్, రాజు, చిన్న, రవి సాగర్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విజ్ఞానాన్ని పంచిన స్టాళ్లు


డ్రోన్ టెక్నాలజీ


సూక్ష్మ బిందు సేద్యం కు కావలసిన పరికరాలు


యూకలిప్టస్ మొక్కల సాగు కోసం అవగాహన కల్పించే స్టాల్

**బుద్వేల్, మార్చి 9 (నమస్తే ఉదయం)**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ, కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ ల ఆధ్వర్యంలో ఆది, సోమవారాలలో రాజేంద్రనగర్ లో నిర్వహించిన మెగా మహిళా రైతు మేళా కు విశేష ఆదరణ లభించిం ది. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఎనిమిది వేల మంది వరకు మహిళ, పురుష రైతులు ఈ మేళా లో పాల్గొన్నారు. మేళా సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, సీడ్ కంపెనీలు, ప్రైవేటు సంస్థలకు చెం దిన 80వరకు స్థాళ్లు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు.వరి, మొక్క జొన్న వ్యవసాయ క్షేత్రంలో నానో డీఏపీ అప్లికేషన్ స్ప్రే చేసిన పొలాల గురించి వివరించిన కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రతినిధులుయూరియా కు బదులు నానో డీఏపీ అప్లికేషన్ చేసిన వరి, మొక్క జొన్న పంటలు బలంగా ఉన్నాయని కోరమండల్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శంకర సుబ్రమణ్యయన్, వైస్ ప్రెసిడెంట్ జీవి సుబ్బారెడ్డి లు వివరించారు. వ్యవసాయ వర్సిటీ కాలేజ్ ఫామ్ లో జరిగిన వంట ప్రదర్శన లో వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తో కలసి రైతులకు వివరించారు. గ్రోమోర్ వంట షెడ్యూల్, నానో ఎరువులు ఉపయోగించి పండించినే వరి, మొక్కజొన్న, క్యాబేజీ, టమాట, వంకాల పంటలను రైతులకు చూపించి వాటి గురించి తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు.

**డ్రోన్ టెక్నాలజీ ద్వారా సులభంగా మందులను స్ప్రే చేయవచ్చు**

కోరమండల్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్ టెక్నాలజీ స్టాల్ ను యువ రైతులు ఆసక్తితో గమనించారు. డ్రోన్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. రూ. 6లక్షల ఖరీదు చేసే అగ్రిగేటర్ ఈ10ప్లస్ డ్రోన్ 900 ఎకరాల వరకు స్ప్రే చేస్తుందన్నారు. బ్యాటరీ అయిపోతే తిరిగి 55వేలు పెట్టి కొనుగోలు చేస్తే మరో తొమ్మిది వందల ఎకరాలకు స్ప్రే చేస్తుందన్నారు. ఒక ఎకరం పొలాన్ని ఐదు నిమిషాలలో స్ప్రే చేయవచ్చన్నారు. డ్రోన్ టెక్నాలజీ గురించి కోరమండల్ గ్రోమోర్ సెంటర్ వారు సూచనలు అందజేసా రన్నారు. ఘట్కేసర్ లో శిక్షణ కేంద్రం ఉందని, దేశ వ్యాప్తంగా డీజీసీఏ అనుమతి పొందిన ఆరు శిక్షణ కేం ద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

**డ్రిప్ ఇరిగేషన్ తో నీటి ఆదా చేసుకోవచ్చు**

రాణిగంజ్ కు చెందిన ఆర్ఆర్ అగ్రోస్ సంస్థ వారు ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ విధానం రైతులను ఆకట్టుకుంది. వెయ్యి మీటర్ల పైపుకు రూ.2800 ఖరీదు ఉ


చిరు ధాన్యాల స్టాల్

ంటుందన్నారు. ఒక ఎకరాకు డ్రిప్ పెట్టాలంటే రూ.45వేలు ఖర్చు వస్తుందని, నాలుగు సంవత్సరాల వరకు అది పనిచేస్తుందని స్టాల్ నిర్వాహకులు నిత్యారెడ్డి తెలిపారు. కావాల్సిన వారు 6302239406 నెంబరు కు సంప్రదించి సమాచారం తెలుసుకోవచ్చన్నారు.

**యూకలిప్టస్ మొక్కల పెంపకంతో లాభాలు :**

ఆదిలాబాద్ కాగజ్ నగర్ కు చెందిన ది సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ కు చెందిన అశోక్ యూకలిప్టస్ మొక్కల పెంపకం గురించి వివరిస్తు స్టాల్ ఏర్పాటు చేశారు. మొక్క పెట్టిన మూడు సంవత్సరాల తర్వాత పంట చేతికి వస్తుందన్నారు. నీళ్లు ఉంటే ఎకరానికి 40 నుంచి 60 టన్నులు పంట వస్తుందన్నారు. నీరు లేకుంటే 25 నుంచి 30 టన్నులు వస్తుందన్నారు. మూడు సంవత్సరాలకొకసారి పంట కోయవచ్చన్నారు. ఇతర వివరాలకు 9542550093 నెంబరులో సంప్రదించవచ్చన్నారు.

**ఫామ్ ఆయిల్ పంటలకు సబ్సిడీలు అధికం**

ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఫామ్ ఆయిల్ తోటల పెంపకానికి మంచి సబ్సిడీలు ఉన్నాయని స్టాల్ నిర్వాహకులు తెలిపారు. ఒక ఎకరానికి 57 మొక్కలు నాటుకోవచ్చన్నారు. నాలుగు సంవత్సరాలలో క్రాప్ వస్తుందని, మొక్కల మీద ఎస్సీ ఎస్టీ లకు రూ.200లకు లభించే ఒక మొక్క కేవలం రూ. 20 కే ఇవ్వడం జరుగుతుందన్నారు. డ్రిప్ పైన ఎస్సీ ఎస్టీ లకు 100శాతం సబ్సిడీ ఉంటుందని, జనరల్ కు అ తే 90శాతం, ఓసీ లకు 80శాతం సబ్సిడీలు ఉంటాయన్నారు. ఇతర వివరాలకు ఆయిల్ ఫెడ్ ఓపీడీ మేనేజరు ప్రవీణ్ రెడ్డి సెల్ 7989580603 నెంబరు లో సంప్రదించవచ్చన్నారు.

**మిగతా స్టాల్ లలో....**

రాజేంద్రనగర్ లోని పీవీ నర్సింహ్మా రావు పశువైద్య విశ్వవిద్యాలయంలో కుందేలు, బాతులు, కడక్నాత్ కోళ్లు, కంజు పిట్టలు, టర్కీ కోళ్లు తదితర వాటిని విక్రయించడం జరుగుతుందని ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. అన్ని పనిరోజులలో కోళ్ల పెంపకం గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 9347589724 నెంబరులో సంప్రదించవచ్చన్నారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల పూల మొక్కల × సాగు కు సబ్సిడీ తో కూడిన ప్రోత్సాహం అందజేస్తామని ఉద్యాన శాఖ అధికారులు వివరించారు. నీటి సౌకర్యం ఉంటే డ్రిప్, కూరగాయలు, పండ్ల తోటల సాగుకు అన్ని రకాల ప్రోత్సాహకాలు అందచేయడం జరుగుతుందన్నారు. రాజేంద్రనగర్ లోని జాతీయ చిరుధాన్యాల సంస్థ పండించే చిరుధాన్యాలు, వరి పరిశోధన సంస్థ పండించే వరి రకాలు, ఇక్రిశాట్ ఆధ్వర్యంలో పండించే విత్తనాలు, వాటి రకాల గురించి ఆయా స్థాళ్లలలో ఏర్పాటు చేసి రైతులకు వాటి గురించి వివరించారు.


వరి విత్తనాలు


ఆయిల్ ఫామ్ స్టాల్


ఉద్యాన శాఖ స్టాల్



## స్వల్పకాలిక వృత్తి నైపుణ్య కోర్సులతో యువతకు ఉపాధి అవకాశాలు మెండు

**కోర్సుల శిక్షణా కార్యక్రమాల ప్రారంభోత్సవంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వైదేహి.**

**- ఓల్డ్ సిటి ఐటిఐలో రోబోటిక్ కోర్సులతో పాటు ఉపాధి కోరుకునే యువతకు కొత్త కోర్సులు : ప్రిన్సిపాల్ ఎస్.రేణుక**

**చార్మినార్, మార్చి 9(నమస్తే ఉదయం)**

స్వల్పకాలిక వృత్తి నైపుణ్య కోర్సులు చేసే యువతకు ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వైదేహి అన్నారు. ఐటిఐ లలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుతో ప్రభుత్వం రోబిటిక్స్ కోర్సులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆమె గుర్తు చేశారు. సోమవారం ప్రజా పాలన – ప్రగతి ప్రాణాళికా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వైదేహి ఓల్డ్ సీటి ఐటిఐ/ ఏటిసి లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె 99 రోజుల కార్యాచరణ ప్రణాళికతో కూడిన స్వల్పకాలిక కోర్సుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఓల్డ్ సిటీ ఐటిఐ , ఏటిసి ప్రిన్సిపాల్ ఎస్.రేణుక విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆధునిక, సాకేంతిక కోర్సుల ద్వారా అనేక ఉపాధి మార్గాలు ఉన్నాయన్నారు. పారిశ్రామిక శిక్షణ , అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులతో పాటు అందుబాటులో ఉన్న స్వల్పకాలిక వృత్తి నైపుణ్య కోర్సుల వైపు యువత దృష్టిసారించాలని సూచించారు. వారు ఎంచుకునే ఆయా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని పేర్కన్నారు. ఈ కార్యక్రమాన్ని ఖులికఖతుబ్ షా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పరమేశ్వరి , నాస్కామ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ హిమాబిందు , ఓల్డ్ సిటీ ఐటిఐ ,ఏటిసి అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ముగిసిన

# రెండు రోజుల మెగా మహిళా రైతు మేళా

### భారీగా హాజరయిన మహిళా రైతులు

### ఆరోగ్య కరమైన ఆహార ఉత్పత్తి లో మహిళా రైతులది కీలక పాత్ర : ఉప కులపతి అల్దాస్ జానయ్య

### ముగింపు సమావేశాని కి ముఖ్య అతిధులుగా హాజరు అయిన డాక్టర్ చిన్నారెడ్డి, సురేంద్ర మోహన్

**రాజేంద్రనగర్, మార్చి 9 (నమస్తే ఉదయం) :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ, కోరమాండల్ సంస్థ లు సంయుక్తం గా నిర్వహించిన రెండు రోజుల మెగా మహిళా రైతు మేళా ఈరోజు ఘనం గా ముగిసింది. తొలి రోజు 6,000 మంది , రెండో రోజు సుమారు 5,000 మంది.. మొత్తం గా పదకొండు వేల మంది మహిళా రైతులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్షేత్ర ప్రదర్శన లని రైతు లు చాలా ఆసక్తి గా తిలకించారు. కొత్త మొక్కజొన్న వంగడాల తో పంట మార్పిడి లాంటి క్షేత్ర ప్రయోగ ప్రదర్శన లని మహిళా రైతులు ఆసక్తి గా పరిశీలించారు. యూరియా వినియోగం లేకుండా నానో యూరియా ప్రత్యామ్నాయం గా వాడి దిగుబడి తగ్గకుండా వివిధ పంటల సాగు కి సంబంధించిన ప్రదర్శనా క్షేత్రాలని మహిళా రైతులు సందర్శించి శాస్త్రవేత్తల నుంచి వివరాలు సేకరించారు.ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి తో కలిసి విశ్వవిద్యాలయం ఉప కులపతి అల్దాస్ జానయ్య వందలాది మంది మహిళా రైతులతో ప్రయోగ శాల ల వద్ద మాట్లాడారు. ఉప కులపతి స్వయం గా యూరియా వినియోగించకుండా పంటలు పండించే విధానాన్ని రైతు లకు వివరించారు. అదే విధం గా వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ వేటు సంస్థలు ఏర్పాటు చేసిన 81 స్టాళ్లను మహిళా రైతులు సందర్శించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాలను పరిశీలించారు. వివిధ వ్యవసాయ అంశాల పై విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రదర్శించిన ఆటా పాట కార్యక్రమాలని రైతులు చాలా ఆసక్తి గా చూసారు. ముగింపు సమావేశం లో ఉపకులపతి మాట్లాడుతూ ఈ మేళా కి భారీ ఎత్తున మహిళా రైతులు తరలి వచ్చారని అల్దాస్ జానయ్య అన్నారు. సుమారు 11 వేల మంది మహిళా రైతులు హాజరు అయ్యారన్నారు. ఈ రెండు రోజుల కార్యక్రమం లో నేల ఆరోగ్యం, ఆధునిక వ్యవసాయం లో మహిళలపాత్ర పై అవగాహన కల్పించామన్నారు. కోటి మంది మహిళలని కోటీశ్వరులని చేయాలన్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి లక్ష్య సాధనలో మహిళా రైతులది చాలా కీలక పాత్ర అని


38599: నానో ఎరువుల వాడకం గురించి వివరిస్తున్న కోరమాండల్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ శంకర సుబ్రమణ్యన్, వైస్ ప్రెసిడెంట్ జీవి సుబ్బారెడ్డి

జానయ్య అభిప్రాయపడ్డారు.అధిక రసాయనాలని వివిధ పంటల సాగు లో వాడటం వల్ల నేల ఆరోగ్యం, గాలి, నీటి నాణ్యతలు క్షీణిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీని ఫలితం గా రసాయన అవశేషాలతో కూడిన ఆహార పదార్ధాల ఉత్పత్తి,వినియోగం వల్ల మానవాళి కొత్త ఆరోగ్య సమస్య లతో కొట్టుమిట్టాడుతోందని జానయ్య అభిప్రాయ పడ్డారు . బిడ్డ లకు జన్మనిచ్చి వారిని ఆరోగ్యవంతులగా తీర్చిదిద్దే విషయం లో మహిళల పాత్ర ఎంత కీలకమో అదే విధంగా ఆరోగ్యవంతమైన ఆహారోత్పత్తుల విషయం లో మహిళల పాత్ర అంతే ఉంటుందని జానయ్య గుర్తు చేశారు. అందుకే పంటల ఉత్పత్తి లో సాధ్యం అయినంత వరకూ రసాయనాల వాడకం తగ్గించి సేంద్రియ పదార్ధాల ద్వారా నాణ్యమైన ఆహారపదార్ధాలని ఉత్పత్తి చేయాలని అల్దాస్ జానయ్య పిలుపునిచ్చారు. ఈ ముగింపు సమావేశానికి వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్ ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి,సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాస్,విత్తాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యురాలు భవానీ రెడ్డి, కోరమాండల్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి తదితరులు అతిధులుగా పాల్గొన్నారు. .మేళా ను ఘనం గా నిర్వహించిన పీ జే టీ ఏ యూ ను సురేంద్ర మోహన్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు, వ్యవసాయ రంగ అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ పెద్ద మొత్తం లో నిధులు ఖర్చు చేస్తుందని సురేంద్ర మోహన్ వివరించారు. వరి ఉత్పత్తి లో తెలంగాణ ప్రథమ స్థానం లో ఉందన్నారు. అదే విధం గా కూరగాయలు, పూలు,ఆయిల్ పామ్ తదితర పంటల సాగు పెరగాలన్నారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే నెల 4 వ తేదీ నుంచి మే 9 వ తేదీ వరకూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ వ్యవసాయం, అనుబంధ రంగాలకి సంబంధించిన 12 అంశాల పై అవగాహన కల్పిస్తామని సురేంద్ర మోహన్ ప్రకటించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలని బాగా ప్రోత్సహిస్తున్నట్లు సురేంద్ర మోహన్ తెలిపారు. పంటల మార్పిడి,యాంత్రీకరణలకి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని అన్వేష్ రెడ్డి తెలిపారు. నాణ్యమైన విత్తనాలు, అవసరం అయిన మేరకే ఎరువులు,పురుగుమందులు వాడాలని ఆయన రైతాంగానికి సూచించారు. అధిక రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల నేల ఆరోగ్యం తో పాటు మానవ ఆరోగ్యం ప్రమాదంలో పడుతున్నాయని పీవీ శ్రీనివాస్ అన్నారు. ఇప్పుడిప్పుడే సేంద్రీయ వ్యవసాయ విధానాలని మరలా రైతు లు అనుసరిస్తుండటం శుభ సూచకం అని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యవసాయం లో మహిళలు చాలా కీలకమని భవానీ రెడ్డి అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ, సేంద్రీయ వ్యవసాయ విధానాల పై మహిళా రైతులు ఇంకా అవగాహన పెంచుకోవాలని భవానీ రెడ్డి సూచించారు. ఈ సందర్భం గా సీనియర్ వ్యవసాయ పాత్రికేయులు కూర్మనాథ్, శ్రీ బాల, ప్రసన్న లని అవార్డు ల తో సత్కరించారు. అదేవిధంగా అతిథులను సన్మానించారు. ఆటా పాటా ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకి బహుమతులు అందచేశారు. ముగింపు కార్యక్రమం లో రైతులు, విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్ర వేత్తలు, కోర మాండల్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


యూరియా వాడకుండ పండిస్తున్న వరి పంట గురించి వివరిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య. చిత్రంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నా రెడ్డి



వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ను సన్మానిస్తున్న కోరమాండల్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జీవి సుబ్బారెడ్డి


పంట పొలాలను పరిశీలిస్తున్న రైతులు

## దుష్టశక్తులు ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా

# జూరాల ప్రాజెక్ట్ హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేస్తాం

**తమ రాజకీయ స్వలాభం కోసం అభివృద్ధిని అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు ....**

**నియోజకవర్గాల అభివృద్ధి కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది..**

**జూరాల ప్రాజెక్టు హై లెవెల్ బ్రిడ్జి ను కచ్చితంగా పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**





**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 9(నమస్తే ఉదయం)**

గద్వాల జిల్లా కేంద్రం నందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గరికి ఆత్మకూర్ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు, పెద్ద ఎత్తున వచ్చి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి నిన్న జరిగిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి పాలమూరు జిల్లా నీటిపారుదల సమీక్ష సమావేశంలో ప్రతిపక్ష నాయకురాలు జూరాల ప్రాజెక్టు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులను ఆపివేయాలని చెప్పిన మాట విన్న వెంటనే మాకు చాలా బాధాకరమైనది. ఆత్మకూరు మండల అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తూ దుష్టశక్తులు బ్రిడ్జి నిర్మాణ పనులను ఆపివేయ దిశగా ఆలోచన చేస్తున్న సంఘటన మా దృష్టికి రావడం వెంటనే మా మంత్రికి, గద్వాల ఎమ్మెల్యే ని కలిసి బ్రిడ్జి నిర్మాణం పనులను ఎలాంటి ఇబ్బంది లేకుండా బ్రిడ్జి నిర్మాణ పనులను కొనసాగించాలని కోరారు. ఆత్మకూరు మండల ప్రజా ప్రతినిధి మాట్లాడుతూ.... గత సంవత్సరం నీటిపారుదల శాఖ మంత్రి జూరాల ప్రాజెక్టు సందర్శన వచ్చిన సందర్భంలో గద్వాల ఆత్మకూర్ హై లెవెల్ బిడ్జి నిర్మాణానికి 120 కోట్లు నిధులను కేటాయించి. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శిలాఫలకాన్ని ప్రారంభించి నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగింది. ఈ తరుణంలో నిన్న ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రుల ఎమ్మెల్యేల నీటిపారుదల శాఖపై సమీక్ష సమావేశం నందు ప్రతిపక్ష నాయకులు బ్రిడ్జి నిర్మాణ పనులను అడ్డుకుంటున్న వార్త విన్న వెంటనే మాకు చాలా బాధాకరమైనది. ఎటువంటి పరిస్థితుల్లో ఈ నిర్మాణం పనులను కొనసాగించాలని మంత్రి గారి దృష్టికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆత్మకూర్ నుండి గద్వాల రావడానికి దాదాపుగా 33 కిలోమీటర్లు ఉంటుంది కానీ ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణం చేస్తే 8 కిలోమీటర్ల లోపే గద్వాలకు చేరుకోవడం జరుగుతుంది ఇక్కడ నుండి ఇట కర్నూలు గానీ ఆటు మంత్రాలయం వెళ్లడానికి సులభంగా ఉంటుంది అదేవిధంగా రెండు నియోజకవర్గాలలో రవాణా సౌకర్యం జరగడం వల్ల అభివృద్ధి కూడా సాధ్యమవుతుంది గద్వాల నుండి హైదరాబాద్ కు వెళ్లడానికి కూడా సులభంగా రోడ్డు మార్గం సౌకర్యం హై లెవెల్ బిడ్జి నిర్మాణం వైపుగా వెళ్లడం వల్ల సమయము వృధా కాకుండా ఎంతో తొందరగా హైదరాబాద్ వెళ్లడానికి జరుగుతుంది. ఆత్మకూరు మండలం అభివృద్ధి చెందాలంటే ఈ బ్రిడ్జి నిర్మాణం పలనులను ఎలాంటి ఇబ్బంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వాకిటి శ్రీహరి గద్వాల ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసే విధంగా కృషి చేయాలని మా ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.... నిన్న హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో ఉమ్మడి పాలమూరు జిల్లా సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టుల విషయాలపై సమీక్షా సమావేశం నందు జూరాల ప్రాజెక్టు హై లెవెల్ బిర్జు నిర్మాణం పనిలో కొనసాగుతున్న సందర్భంలో కొంతమంది దుష్టశక్తులు దానిని ఆపాలని మీడియా ద్వారా మాట్లాడడం జరిగింది . వాళ్లు అభివృద్ధిని చూసి ఓర్వలేక బ్రిడ్జి నిర్మాణం పనులు ఆపాలని మాట్లాడడం సరైన పద్ధతి కాదు వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. ఎంతమంది ఎన్ని ప్రయత్నాలు చేసినా సీఎం రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి జిల్లా మంత్రి ల సహకారంతో ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధికమిస్తూ బ్రిడ్జి నిర్మాణం పనులను పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ప్రజలు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు అబద్ధపు మాయమాటలను నమ్మి మోసపోకండి ఎన్ని ఇబ్బందులు ఆ కంటాలు ఎంతమంది ఎన్ని కుట్రలు చేసిన జూరాల ప్రాజెక్టు హై లెవెల్ బిర్జు నిర్మాణం పూర్తి కావడం మాత్రం కచ్చితంగా జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ బంబు రామన్ గౌడు, మాజీ వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, కౌన్సిలర్ చందశేఖర్, ఆత్మకు రీర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ ప్రజా ప్రతినిధులు, నాయకులు కురుమన్న, పరశురాముడు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సమాజ అభివృద్ధిలో

# మహిళల పాత్ర కీలకం

**అయిజ, మార్చి 9 (నమస్తే ఉదయం)**

మహిళలు సమాజ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని అయిజ తహసీల్దార్ జ్యోతి అన్నారు.ఎస్ బిఐ ఫౌండేషన్ -- భవిష్య భారత్ ఆధ్వర్యంలో ఉత్తనూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథిగా హాజరైనతహసీల్దార్ ఎన్. జ్యోతి మాట్లాడుతూ....దేశ అభివృద్ధికి మహిళలు కీలకమన్నారు. ప్రతీ కుటుంబంలో మహిళను విద్యావంతురాలిని చేస్తే ఆ కుటుంబం, సమాజం అభివృద్ధి సాధించిన ట్లేనన్నారు. అలాగే గ్రామీణ మహిళలు విద్య, ఆరోగ్యం , ఆర్థిక స్వావలంబనలో ముందుకు రావాలని సూచించారు.అదే విధంగా భావిష్య భారత్ సంస్థ మహిళల అభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆమె ప్రశంసించారు.అనంతరం ఎస్బీఐ భావిష్య భారత్ ఆధ్వర్యంలో ప్రముఖులను శాలువాతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. సన్మానించిన వారిలో సర్పంచ్ దగ్గుపాటి రాణెమ్మ, వెటర్నరీ డాక్టర్ డాక్టర్ వరలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇంధు మైత్రి, ప్రధానోపాద్యాయురాలు విజయ లక్ష్మీ, వార్డ్ మెంబర్ లను, అంగన్వాడీ టీచర్లను ఆశ వర్కర్లను, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు. అనంతరం మహిళల కోసం వివిధ వినోదాత్మక ఆటలు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్బీఐ భావిష్య భారత్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో హిట్ అండ్ రన్ కేసు నమోదు

**మద్యం మత్తులో కారు నడిపిన డ్రైవర్**

**రెండు ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టిన కారు**

**నలుగురికి స్వల్ప గాయాలు**

**కారును వెంబడించి పట్టుకుని డ్రైవర్‌కు దేహ శుద్ధి చేసిన స్థానికులు**

**బుద్వేల్, మార్చి 9(నమస్తే ఉదయం) :**

మైలార్ దేవ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి వేళ మద్యం మత్తులో కారు డ్రైవర్ రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టాడు. ప్రమాదం జరిగిన వెంటనే కారు ఆపాల్సింది పోయి, డ్రైవర్ మరింత వేగంగా కారును ముందుకు పోనివ్వడంతో బైక్ కారు కింది భాగంలో చిక్కుకుపోయింది.దింతో 200 మీటర్ల వరకు బైక్ ను ఈడ్చుకువెళ్లాడు. ఎస్సై రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... షాద్ నగర్ కు చెందిన సర్ఫా రాజ్, హుస్సేన్, షమీర్, మాజీద్ లు ఆదివారం రాత్రి చార్మినార్ లో షాపింగ్ చేసేందుకు రెండు ద్విచక్ర వాహనాలపై నలుగురు మిత్రులు పల్లె చెరువు మీదుగా చార్మినార్ కు వెళ్తున్నారు. నగరానికి చెందిన కిషోర్, టోటన్ లు దుర్గ నగర్ లో జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లి పల్లెచెరువు మీదుగా ఇంటికి వెళ్తున్నారు.పల్లె చెరువు నుంచి చాంద్రాయణగుట్ట వైపు వెళుతున్న కారు అతివేగంగా ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాలను బలంగా ఢీకొట్టాడు. దీంతో బైక్ లపై వెళ్తున్న నలుగురు మిత్రులు పక్కకు పడిపోవడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే కారును ఆపాల్సిన డ్రైవర్ అలానే పోనివ్వడంతో కారును వెంబడించి మిధాని వద్ద పట్టుకున్నారు. డ్రైవర్ కిషోర్ ను చితకబాది, కారు ను పూర్తిగా ధ్వంసం చేసిన అనంతరం పోలీసులకు అప్పగించారు.ఈ ఘటనపై మైలార్ దేవ్ పల్లి పోలీసులు డ్రైవర్ పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుతో పాటు, నిర్లక్ష్యంగా కారు ను నడిపినందుకు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

**మద్యం సేవించిన డ్రైవర్...**

ప్రమాదానికి ప్రధాన కారణం డ్రైవర్ అతిగా మద్యం సేవించడమేనని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.కారు డ్రైవర్ కిషోర్ మద్యం మత్తులో ఉండి, వాహనంపై నియంత్రణ కోల్పోవడమే కాకుండా, ప్రమాదం జరిగగానే భయంతో పారిపోయే క్రమంలో బైక్ ను అలాగే ఈడ్చుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.



వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి - జిల్లా గౌరవ అధ్యక్షులు

## రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే

# అసెంబ్లీ ముట్టడి చేస్తాం

**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి9(నమస్తే ఉదయం)**

తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు సోమవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని వారి క్యాంప్ కార్యాలయంలో 100 మంది జిల్లా వడ్డెర నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి వచ్చే బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు కేటాయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వినతి పత్రం అందజేసిన జిల్లా గౌరవ అధ్యక్షులు కోండాపురం గోపాల్ మీడియాతో మాట్లాడుతూ వడ్డెర కుల అభ్యున్నత కోసం వడ్డెర కులాన్ని (బిసి)జాబితా నుండి తొలగించి(ఎస్టి)జాబితాలో చేరుస్తామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల వడ్డెర సంఘం బహిరంగ సభలో ప్రకటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలోమాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మహబూబ్ నగర్ ఎంపీగా ఉన్న సమయంలో వడ్డెర కులాన్ని (ఎస్టి)లో చేర్చాలని కేంద్రానికి లేఖ రాశారు.స్వరాష్ట్రం ఏర్పడ్డాక ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డెర కులాన్ని (ఎస్టి)లో చేర్చాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి బహిరంగ లేఖ రాశారు.2018లో మెదక్ జిల్లా ముత్తంగి వడ్డెర సంఘం బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వడ్డెర కులాన్ని (ఎస్టి)లో చేర్చుటకు అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపిస్తానని వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తానని బహిరంగ సభలో ప్రకటించారు. జూడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ అనేక బహిరంగ సభలో వడ్డెర కులాన్ని (ఎస్టి)జాబితాలో చేరు స్తామని ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టో 31వ పేజీ 5వ లైన్ లో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో పొందపరిచారు.స్వరాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డెర్లను ఏనాడు పట్టించుకోలేదని. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశ్రయించారు కానీ మా వడ్డెర్ల ఓట్లను వేయించుకొని ఎమ్మెల్యేలుగా గెలిచి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వడ్డెర్లను మర్చిపోయి వడ్డెర్లకు ఇచ్చిన హామీలు మర్చిపోయారు.ప్రభుత్వం ఏర్పడి 27నెలలు గడుస్తున్న వడ్డెర్ల అభ్యున్నత గురించి ఎక్కడ మాట్లాడిన దాఖలాలు లేవు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రేపు జరగబోయే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో వడ్డెర్ల గురించి ప్రస్తావించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించి వడ్డెర కులాన్ని (ఎస్టి)జాబితాలో చేర్చుటకు అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపాలి..రాష్ట్ర ప్రభుత్వం స్పందించని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర్లందర్నీ కూడగట్టుకొని అసెంబ్లీ ముట్టడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాని హెచ్చరిస్తున్నాము.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జె. నర్సింహ, గద్వాల నియోజకవర్గ ఇంచార్జి ఇసుక సత్యం, గద్వాల్ టౌన్ ఉపాధ్యక్షులు వీరేష్, టౌన్ కార్యదర్శి రామకృష్ణ, రాముడు, వీరన్న వడ్డెర నాయకులు , కులపెద్దలు తదితరులు పాల్గొన్నారు



రాజమౌలి కి నివాళులు ఘటిస్తున్న జనగామ సిపిఎం నాయకులు

# కూసం రాజమౌళి మరణం పీడిత ప్రజలకు కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

**గంగాదేవి పల్లి లో వారి భౌతికకాయంపై పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించిన సిపిఎం జనగామ జిల్లా కమిటీ**

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 09 (నమస్తే ఉదయం):**

ఉమ్మడి వరంగల్ జిల్లా సిపిఎం సీనియర్ నేత దేశంలోనే అత్యుత్తమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దిన గంగాదేవిపల్లి గ్రామ రూపశిల్పి ఉత్తమ కమ్యూనిస్టు కూసం రాజమౌళి మరణం పీడిత ప్రజలకు కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని వారి ఆశయ సాధన కోసం ఉద్యమించుతామని పేర్కొంటూ గంగదేవిపల్లిలో కూసం రాజమౌళి భౌతికయంపై సిపిఎం జనగామ జిల్లా కమిటీ సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా వారి మృతికి తీవ్ర సంతాపం తో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పాటలతో నినాదాలతో వారి త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూసం రాజమౌళి నేతృత్వంలో అనేక ప్రజా ఉద్యమాలు సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. గంగాదేవి పల్లి గ్రామ సర్పంచిగా ప్రజల మన్ననలు పొందడమే కాదు ప్రపంచమే గుర్తించేలా వివిధ దేశాల ప్రతినిధులు వచ్చి సందర్శించేలా ఆ గ్రామాన్ని ఆయన నాయకత్వన తీర్చిదిద్దిరు. ఆగ్రామానికి జాతీయ నిర్మల్ పురస్కార అవార్డులు అనేకం వచ్చాయని. అంతర్జాతీయ గుర్తింపు కూడా ఖ్యాతిని పొందిందని, భారత మాజీ రాష్ట్రపతిలు ప్రణబ్ ముఖర్జీ, ఏపీజే అబ్దుల్ ఖలాం, మాజి భారత ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా గౌరవ పురస్కారాలు అందుకున్నారు.అలాగే ప్రధాని నరేంద్ర మోడీ సబ్కా సాత్ సబ్కా వికాస్ కార్యక్రమాలలో కూడా గంగదేవిపల్లి కీర్తిని కొనియాడారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు సైతం రాజమౌళి గొప్పతనాన్ని గ్రామ అభివృద్ధిని కీర్తించుకునే విధంగా వారు గంగాదేవి పల్లి గ్రామ అభివృద్ధిని చేశాడని తెలిపారు. గొప్ప కమ్యూనిస్టు నేతని వారి త్యాగాన్ని, స్ఫూర్తిని కొనియాడారు. తను నమ్మిన మార్క్సిజం-లేనినిజం సిద్ధాంతాన్ని మరణించేంతవరకు ఆచరించిన మహనీయుడు అని వారి ఆదర్శాలను, స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లేందుకు వారి ఆశయ సాధన యువత కృషి చేయాలని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పాల్గొన్నారు.




# డిగ్రీ ప్రభుత్వ మహిళా కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 9(నమస్తే ఉదయం)**

గద్వాల్ పట్టణంలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వెంకంపేట గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక వేసవి శిబిరం మూడవ రోజు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలతో కొనసాగింది. ఈ సందర్భంగా చీూా వాలంటీర్లు గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహిస్తూ రోడ్ల పక్కన ఉన్న చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామస్తులకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించి, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. మహేందర్ ., విద్యార్థినులకు ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పొదుపు, ఆర్థిక నియంత్రణ, బ్యాంకింగ్ సేవల వినియోగం వంటి విషయాలపై విద్యార్థినులకు వివరించారు. భవిష్యత్తులో ఆర్థికంగా బలంగా ఉండాలంటే చిన్నప్పటి నుంచే పొదుపు అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ఎన్ ఎస్ ఎస్ కార్యకలాపాల ద్వారా విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. మీనాక్షి మాట్లాడుతూ... ఎన్ ఎస్ ఎస్ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సేవా భావం,సామాజిక బాధ్యత పెరుగుతాయని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. జగన్ మోహన్ శిబిరం కార్యక్రమాల గురించి వివరించి, విద్యార్థులు సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు , గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733